
VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 03-03-2024 సంపుటి : 06 సంచిక : 174 పేజీలు : 8 వెల : రూ 3-00

# వైకాపాకు కాలం చెల్లినట్లే...





**జనసేన-టిడిపిలతో వైసిపి షేక్**
**రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం**
**రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో పొత్తు**
**ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచేసారు**
**ఎదరించిన వారిని అడ్డంగా నరికేశారు**
**40 ఏళ్ల రాజకీయంలో ఇంత అరాచకం చూడలేదు**
**టిడిపిలో చేరిన వేమిరెడ్డిం దంపతులు**
**చేరిక సభలో టిడిపి అధినేత చంద్రబాబు విమర్శలు**

నెల్లూరు,మార్చి2( విభారె) : రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమొందించేందుకు మనమంతా ఒక్కటి కావాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో కలసి పొత్తులు పెట్టుకున్నామని, దీనిని కూడా వైసిపి జీర్ణించుకోవడం లేదన్నరు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఎపిని జగన్ దోచుకున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో వారిద్దరూ పసుపు కండువా కప్పుకొన్నారు. ఇటీవల వైకాపాకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రెడ్డితో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు తెదేపాలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా తెదేపా-జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ఆయన.. ప్రజా సేవకు మారుపేరు. యుద్ధానికి సై అంటూ అంతా ముందుకొస్తున్నారు. వేమిరెడ్డి రాకతో సునాయాసంగా గెలవబోతున్నాం. ప్రజలకు సేవ చేసే ఏకైక ఉద్దేశంతోనే వేమిరెడ్డి పార్టీలోకి వచ్చారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయింది. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా. రాజకీయా లకు గౌరవం తెచ్చే వ్యక్తులను పార్టీలోకి స్వాగతిస్తున్నా. ప్రశ్నించిన వారిని వేధించడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారు. మనమంతా బానిసలం.. ఆయన రారాజు.. అనుకుంటున్నారు. ఎవరైనా ఆయన్ను వ్యతిరేకించినా.. చేసింది తప్పని చెప్పినా.. ఇక వారి పని అయిపోయినట్లే. అలా ప్రశ్నించినం దుకే సొంత పార్టీ నేతలకు సైతం వేధింపులు తప్పలేదు. సీఎం జగన్ అవలంబిస్తోన్న తీరును చూస్తే చాలా బాధేస్తోంది. వ్యక్తులు, ప్రజాస్వామ్యా నికి గౌరవం ఇచ్చే పార్టీ తెదేపా. అహంకారంతో ఇష్టానుసా రం రాష్టాన్ని నాశనం చేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చింది. ఆ బాధ్యత మన అందరిపై నా ఉంది. ఇది ఏ ఒక్కరి కోసమో కాదు. ఐదు కోట్ల ప్రజానీకం, భావిత రాల భవిష్యత్తు కోసం జగన్‌ను గ్దదె దించాలి. రాష్ట్రం, ప్రజలపై ఎలాంటి గౌరవం లేని వ్యక్తి సీఎంగా ఉండేందుకే ఏమాత్రం అర్హత లేదు. ఆయన విధానాలు నచ్చక వాళ్ల నేతలే పార్టీకి బైబై అంటున్నారు. కార్యకర్తలు తిరుగు బాటు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ ముఖ్యమ ంత్రికి భంగపాటు తప్పదు. వెయ్యి శాతం చెబుతున్నా.. రాష్ట్రంలో రాబో యేది తెదేపా-జనసేన ప్రభుత్వమే' అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతోనే ఉద్ధృతమైన తిరుగుబాటు మొదలవుతుంది. వైకాపా నాయకు లు రోడ్డుమీద తిరగాలంటే భయప డే పరిస్థితి వస్తుంది. ఇప్పటివరకు విశాఖను దోచేసిన వ్యక్తిని నెల్లూరుకు పంపిస్తున్నారు. అక్కడ మొత్తం ఊడ్చేశారు.. ఇప్పుడు నెల్లూరుకు వస్తే ఇక్కడా ఏమీ మిగలదు. తనకు ఎవరూ ఎదురు ఉండొద్దనే నియం తృత్వ ధోరణిలో జగన్ ముందుకెళ్తున్నారు. దోచుకున్న డబ్బుతో ఎక్కడ పడితే అక్కడ సిద్ధం.. సిద్ధం.. అని ప్లెక్సీలు, **(మిగతా 2లో )**

# లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

**195మందితో జాబితా విడుదల**
**వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా**
**దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్**
**గుణ నుంచి జ్యోతిరాదిత్య..పోరుబందర్ నుంచి మన్సూఖ్**
**జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణ వాసులు**



న్యూఢిల్లీ,మార్చి2 : లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు.

# టిడిపిలో చేరిన ఎమ్మెల్యే వసంత

**కండువా కప్పి ఆహ్వానించిన బాబు**



అమరావతి,మార్చి 2 వైఎస్సార్సీపీకి గుడ్‌బై చెప్పేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ టీడీపీలో చేరారు. శనివారం ఉదయం టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్న వసంత కృష్ణ ప్రసాద్... అధినేత సమక్షం లో పార్టీ కండువా కప్పుకున్నారు. కృష్ణప్రసాద్‌తో పాటు మైలవరానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీలో తనకు ఎలాంటి గౌరవం దక్కలేదన్నాం^. చంద్రబాబు మళ్లీ సీఎం కావాల న్నదే తన కోరికన్నారు. ప్రజాగళం పేరుతో ఈ నెల 6 నుంచి చంద్రబాబు ఎన్నికల ప్రచార సభలు కాగా.. మైలవరం టీడీపీ టికెట్‌పై వసంత కృష్ణ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని సర్వేల్లోనూ మైలవరంలో తానే గెలుస్తానని తేలిందన్నారు. జగన్ పలిచి టికెట్ నీకేనని చెప్పినా వద్దని వచ్చేసినట్లు తెలిపారు. చంద్రబాబు పోటీ చేయమంటే చేస్తానని లేకపోతే పార్టీ కోసం పనిచేస్తానని కృష్ణప్రసాద్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి నెట్టెం రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పైకప్పుపై సౌరశక్తి విద్యుత్ ఉత్పత్తి

## వేల్పులగోపాల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్




విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి మార్చి 02 - కర్నూలు జిల్లా కోడుమూరు బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ ప్రధాన మంత్రి శ్రీనరేంద్రమోడీ నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది దీంతో సబ్సిడీ ధరకే ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసుకోవడానికి మార్గం సుగమమైంది కేంద్ర ప్రభుత్వ పథకాన్ని మీరు కూడ సద్వినియోగం చేసుకోవచ్చు సబ్సిడీ తీసుకోవడంతో పాటు మీ ఇంటికి జీవితకాలం ఉచితంగా విద్యుత్ పొందే అవకాశం కొత్త రూఫ్ టాప్ సోలార్ స్కీమ్‌ను (పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన) తొలిసారిగా ఈఏడాది జనవరిలో ప్రధాని శ్రీనరేంద్రమోదీ ప్రకటించారు ఆతర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతినిర్మలసీతారామన్ ఫిబ్రవరి 01న లోక్‌సభలో బడ్జెట్‌ను సమర్పిస్తూ పథకం గురించి ప్రస్తావించారు ఈపథకం కింద భారతదేశ వ్యాప్తంగా కోటి ఇళ్లపైన సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు సామాన్యులకు ప్రయోజనం ఈపథకం వల్ల సాధారణ ప్రజలు తమ ఇళ్ల పైకప్పుపై సౌరశక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు తద్వార విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందుతారు ప్రతి నెల వేల రూపాయలు ఆదా అవుతాయి సౌరశక్తి నుంచి మరింత ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ద్వార విద్యుత్ అవసరాల్లో భారత్ స్వావలంబన సాధించగలుగుతుంది రూ 78 వేల వరకు సబ్సిడీఅధికారిక ప్రకటన ప్రకారం 1 కిలోవాట్ సోలార్ ప్యానెల్ సిస్టమ్‌కు భారతప్రభుత్వం రూ 30 వేలు సబ్సిడీ ఇస్తుంది 2 కిలోవాట్ల ప్యానల్‌కు రూ 60 వేలు సబ్సిడీ 3 కిలోవాట్ల సోలార్ ప్యానల్ సిస్టమ్‌కు రూ 78 వేలు సబ్సిడీ లభిస్తుంది తాకట్టు లేకుండా చౌక వడ్డీ రుణం సబ్సిడీ పోను సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు వెచ్చించే అదనపు మొత్తాన్ని రుణం రూపంలో పొందొచ్చు దీనిపై తక్కువ వడ్డీ తీసుకుంటారు ఈ లోన్ కోసం సామాన్య ప్రజలు ఎలాంటి పూచీకత్తు సమర్పించాల్సిన అవసరం లేదు కేంద్ర ప్రకటన ప్రకారం ఇంటి పైకప్పుపై గరిష్ఠంగా 3 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను బిగించుకోవడానికి 7 శాతం వడ్డీ రేటుతో కొలేటరల్ ఫ్రీ లోన్ అందుబాటులో ఉంటాయన్నారు

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

విజయవాడ,మార్చి2 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని, ద్వితీయ సంవత్సరం తొలిరోజు పరీక్షకు జిల్లాలో 99 కేంద్రాల ద్వారా 35,068 మంది విద్యార్థులకుగాను 34,624 మంది హాజరయ్యారని 444 మంది గైరుహాజరైనట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. జిల్లాలో శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పరిశీలించారు. నగరంలోని లబ్బీపేట నందు గల ఫ్రిడ్జి కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 35,068 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 34,624 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 444 మంది గైరుహాజరైనట్లు ఆయన తెలిపారు. ఒకేషనల్ పరీక్షనలకు సంబంధించి 824 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 776 మంది హాజరయ్యారని 48 మంది గైరుహాజరయ్యారన్నారు. ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షలను పారదర్శకంగా ప్రశాంత వాతావారణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు 35 సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షలను పరిశీలిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం గది లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగు నీరు వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

## జిల్లాల నేతలతో సమావేశం కొనసాగుతోంది

**ఓటర్ల జాబితాలో అక్రమాలు.. అన్నీ ఇన్నీ కావు నిమ్మగడ్డ రమేశ్కుమార్**

విజయవాడ,ఏపీలో ప్రజాస్వామ్యానికి ఇది పరీక్షా సమయమని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్కుమార్ అన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళాజాత కార్యక్రమం లో ఆయన మాట్లాడారు..ఏపీలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడిందని.. పార్టీ, ప్రభుత్వం మధ్య గీత చెదిరిపోయిందన్నారు. ప్రస్తుతం ఓటర్ల జాబితా రూపకల్పనలో చోటుచేసుకున్న అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. "ఏపీలో ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా ఉంది. ఈ విషయంలో పార్టీ నీడ ప్రభుత్వంపై పడకూడదు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు త్వరలో హైకోర్టును ఆశ్రయించనున్నాం. ఎన్నికల అక్రమాలకు ఏపీ ప్రయోగశాలగా కాదు.. వర్సిటీగా మారిం ది. ప్రజల్లో చైతన్యం ఉద్యమంగా మారాలి. మనదైన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఓటు ఒక సాధనం. నేటి యువత ఏది మంచి.. ఏది చెడో తెలుసుకోవాలి. మెరుగైన సమాజానికి యువత తన వంతు పాత్ర పోషించాలి" అని నిమ్మగడ్డ పిలుపునిచ్చారు..

## బీజేపీలో చేరిన పారిశ్రామిక వేత్త వల్లగట్ల రెడ్డప్ప

**మదనపల్లెకు చెందిన పారిశ్రామికవేత్త రెడ్డప్ప బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురందేశ్వరి**

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజువిజయవాడ ,మదనపల్లె కు చెందిన పారిశ్రామికవేత్త వల్లగట్ల రెడ్డప్ప బీజేపీలో చేరారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు తి దగ్గుబాటి పురందేశ్వరి అయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ అవినీతి రహిత, వారసత్వ రహిత పాలనను మోడీ అందిస్తున్నారు. ఏపీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టే దిశగా బీజేపీ ప్రభుత్వం సహకరిస్తుంది. సంక్షేమం, అభివృద్ధి సమ పాళ్లల్లో ఉండేలా మోడీ పాలన. పేద కుటుంబానికి చెందిన మోడీ ప్రధాని అయ్యారు.. . బీజేపీతనే సాధ్యం. సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ బీజేపీ లక్ష్యమని అన్నారు.

## రాగిపిండి పంపిణీని ప్రారంభించిన జెసి కార్తీక్

విజయనగరం, మార్చి 02 ఎండియు వాహనాల ద్వారా రాగిపిండి పంపిణీని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ప్రారంభించారు. స్థానిక కెఎల్పురం రామమందిరం వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు రాగిపిండి ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం బలవర్ధక పోషకాహారమైన రాగిపిండిని ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. కిలో రాగిపిండి ప్యాకెట్కు కార్డుదారులు రూ.11 చెల్లించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతీఒకరూ వినియోగించుకోవాలని కోరారు. రాగిపిండి కావాల్సిన వారికి ఒక కిలో బియ్యం తగ్గించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

# ఏపీలో బీజేపీ ఒంటరి పోరా..



విజయవాడ, మార్చి 2 ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ రాజకీయాలు రసకందాయంలో పడుతున్నాయి. ఏపీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసే ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ శివార్లలో పార్టీ కీలక నేతలు సమావేశమై ఇందుకు సంబంధించి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి వచ్చిన కొంత మంది నేతలు.. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా ఏపీకి చెందిన పలువురు నేతలను కలిసి ఈ అంశంపై చర్చించినట్లు సమాచారం. ఏపీలో బీజేపీ–టీడీపీ–జనసేన కలిసి పోటీ చేస్తాయని భావిస్తుండగా.. తాజా పరిణామం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. టీడీపీ–జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జాబితా విడుదల చేయడమే కాకుండా, ఉమ్మడిగా బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ కూడా తమతో కలిసి పనిచేస్తుందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కొంత కాలంగా దీమాగా చెబుతూ వస్తున్నారు. అంతేకాదు, టీడీపీతో కలిసి పనిచేసేందుకు ఢిల్లీ పెద్దలను ఒప్పించడానికి తాను తిట్లు కూడా తినాల్సి వచ్చిందంటూ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని భావించడం అటు జనసేనకు, ఇటు టీడీపీకి పెద్ద దెబ్బే అవుతుంది. అంతేకాదు.. టీడీపీ, జనసేన నుంచి వచ్చే నేతలను, టికెట్లు రాని వారిని తమ పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర నాయకత్వానికి బీజేపీ అధిష్టానం సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ పెద్దలతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పొత్తుల అంశంపై పలుమార్లు చర్చించారు. ఈ చర్చలు ఓ కొలిక్కి రాకముందే జనసేన–టీడీపీ కలిసి 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం బీజేపీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ జాతీయ నేత శివప్రకాశ్జీ నేతృత్వంలో హైదరాబాద్ నగర శివార్లలో సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ భేటీకి ఏపీ నుంచి 10 మంది ముఖ్య నేతలను మాత్రమే ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఏపీ ఎన్నికలకు సంబంధించి పొత్తులు సహా వివిధ ప్రత్యామ్నాయాలపై సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం. పొత్తులే కాకుండా, సొంతంగా బలపడేందుకు వ్యూహాలను రచించాలని పార్టీ నేతలకు శివప్రకాశ్జీ సూచించినట్లు తెలుస్తోంది. పొత్తుకు బీజేపీ ఆశీస్సులు ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెబుతూ వస్తున్నారు. ఒకవేళ బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంటే.. టీడీపీ–జనసేన కూటమి పరిస్థితి ఏమిటి? పవన్ కళ్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? బీజేపీ విడిగా పోటీ చేస్తే, అది ఎవరికి నష్టం? అనేవి చర్చనీయాంశాలుగా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తుల అంశంపై బీజేపీ త్వరలోనే ప్రకటన చేసే అవకాశం ఉంది.

# అనంతలో తమ్ముళ్లు చివరి ప్రయత్నాలు

అనంతపురం, మార్చి 2 ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నేతలకు టికెట్ టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఆ పార్టీ అధినేత చంద్రబాబు జిల్లా వ్యాప్తంగా 70 శాతం మంది అభ్యర్థులను ఖరారు చేశారు. మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2 పార్లమెంట్ స్థానాలుండగా.. తొలి జాబితాలో 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో మిగిలిన నియోజకవర్గాల్లో ఎవరిని ప్రకటిస్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలుగుదేశం, జనసేన కూటమిలో అభ్యర్థులు ఎవరన్నది ఇంకా స్పష్టత లేకపోవడంతోనే మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించడం లేదని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. టీడీపీ – జనసేన కూటమి, బీజేపీతో పొత్తు కుదిరితే జిల్లాలో కొన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసే అవకాశం కూడా ఉంది. దీనికి అనుగుణంగానే జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీలకు సంబంధించిన నేతలు వారి అధినేతల ముందు వారి బయోడేటా ఉంచి తమకి టికెట్లు కేటాయించాలని పట్టుబడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో జాబితాపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రాప్తాడు, హిందూపురం, పెనుగొండ, తాడిపత్రి, ఉరవకొండ, మడకశిర, రాయదుర్గం, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గం అభ్యర్థులు ఖరారు కాగా.. మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. అనంత అర్బన్ ఇంఛార్జీగా ఉన్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి మొదటి లిస్టులో తన పేరు రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ స్థానంపై జనసేన నేతలు కూడా తీవ్ర ఆశలు పెట్టుకున్నారు. ఈ మేరకు జనసేనాని పవన్ పై వారు ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. అర్బన్ నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు కదిరి పర్యటనలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను ఆశీర్వదించాలని ప్రజలని ఉద్దేశించి ప్రసంగించారు. దీంతో దాదాపుగా కదిరి టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆయన ఖరారైనట్లు తేలిపోయింది. అనూహ్యంగా మొదటి జాబితాలో కందికుంట వెంకటప్రసాద్ పేరు లేకపోవడంతో అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పటికే అక్కడ వైసీపీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఈనయ్ తుల్లను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో సామాజిక సమీకరణాల నేపథ్యంలో తెలుగుదేశం కూడా ముస్లిం నేతనే బరిలోకి దించాలని ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. అటు, గుంతకల్లు నియోజకవర్గం ఇంఛార్జీగా ఉన్న జితేంద్ర గౌడ్ తనకే టికెట్ వస్తుందని ధీమాగా ఉన్న తరుణంలో తొలి జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అటు, మంత్రి గుమ్మనూరు జయరాం వైసీపీని వీడుతారన్న ప్రచారం ఊపందుకున్న క్రమంలో ఆయన కూడా టీడీపీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆయన గత కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు, బీసీ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న గుంతకల్లు నియోజకవర్గంలోనూ అభ్యర్థి ఖరారు విషయంలో ఉత్కంఠ నెలకొంది. ప్రశాంతతకు మారుపేరైన పుట్టపర్తి నియోజకవర్గంలోనూ రాజకీయ వేడి పెరిగింది. నియోజకవర్గంలో అన్ని తానై చూసుకునే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి టికెట్ రాదనే ప్రచారం జరుగుతోంది. తొలి జాబితాలో ఆయన పేరు లేదు. అయితే, వడ్డే సామాజిక వర్గానికి చెందిన మరో నేత కూడా టీడీపీ నుంచి పుట్టపర్తి టికెట్ ఆశిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. పల్లె రఘునాథ్ రెడ్డికే పుట్టపర్తి టికెట్ ఇస్తారా లేక వారి కుటుంబ సభ్యులకు కేటాయిస్తారా.? అనే దానిపై రెండో జాబితాలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా ఉన్న ధర్మవరం నియోజకవర్గంలో ఈసారి ఎవరు పోటీలో ఉంటారా అనేది ఉత్కంఠగా మారింది. 2019 ఎన్నికల అనంతరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి టీడీపీని వీడి బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఈ నియోజకవర్గానికి పరిటాల శ్రీరామ్ ను ఇంఛార్జీగా చంద్రబాబు నియమించారు. ప్రస్తుతం ఆ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సైతం ఆశిస్తున్నారు. దీంతో శ్రీరామ్ కు టికెట్ గండం పొంచి ఉందనే ప్రచారం సాగుతోంది. అయితే, గోనుగుంట్ల ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో ఇంకా స్పష్టత లేదు. జనసేన టీడీపీ కూటమితో బీజేపీ పొత్తు కుదిరితే ధర్మవరం టికెట్ ను బీజేపీ తరఫున గోనుగుంట్లకు కేటాయిస్తారనే ప్రచారం జోరందుకుంది. మరోవైపు, టీడీపీ నుంచి కూడా పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనప్పటికీ చంద్రబాబు రెండో జాబితా విడుదల చేసేంతవరకు ఈ నియోజకవర్గాల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపించటం లేదు. నియోజకవర్గాల్లో నేతలు మాత్రం ఎవరికి వారు టికెట్ తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల బరిలోకి... సునీత...?



కడప, మార్చి 2 వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు 2019 ఎన్నికల సమయంలో కీలక అంశంగా ఉంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హత్య జరిగింది. అప్పటికే చీఫ్ సెక్రటరీతో పాటు డీజీపీ, ఇంటలిజెన్స్ చీఫ్లను కూడా ఈసీ బదిలీ చేసింది. కడప ఎస్పీని కూడా మార్చేశారు. దీంతో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నిస్సహాయుడయ్యారు. తర్వాత ఓడిపోయారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చారు. వివేకా హత్య కేసులో చంద్రబాబుపైనే వైసీపీ ఆరోపణలు చేసింది ఈ ఎన్నికల్లోనూ అదే అంశం హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటి వరకూ నిందితుల్ని పట్టుకోలేకపోవడతో పాటు సీబీఐ విచారణకు ఆదేశించినా పురోగతి లేకపోవడంతో.. ప్రజామద్దతు, ప్రజా తీర్పు కావాలని.. ప్రజల ముందుకు వెళ్లేందుకు వివేకా కుమార్తె సునీత సిద్ధమయ్యారు. తన తండ్రి వివేకానందరెడ్డిని చంపేసి తాను రాక ముందే అంత్యక్రియలు చేయాలనుకున్న వారిని వదిలి పెట్టేది లేదని షర్మిల అంటున్నారు. ఎన్ని ఒత్తిళ్లకు గురైనా ఆమె నితంతర పోరాటం చేస్తున్నారు. న్యాయస్థానంలోనూ ఆమెకు ఊరట లభించలేదు. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై సుప్రీంకోర్టులో వాదనలు కూడా జరగడం లేదు. ఇదే సమయంలో మరోసారి ఎన్నికలు ముంచుకొచ్చేశారు. ఈ సమయంలో ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టిన సునీతా రెడ్డి సోదరుడు జగన్ పై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డిని కూడా సీబీఐ ప్రశ్నించాలని కోరుతున్నారు. అంతే కాదు జగన్ మోహన్ రెడ్డి పార్టీకి ఓటేయవద్దని కూడా పిలుపునిచ్చారు. సునీత ప్రెస్ మీట్ ఏపీ రాజకీయాల్లో సంచలనం అయింది. ఢిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్లో సునీత ప్రజా తీర్పు , ప్రజల మద్దతు కావాలని అడిగారు. ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. అయితే ఏ రూపంలో వెళ్లాలో ఇంకా నిర్ణయించుకోలేదన్నారు. కానీ సునీత ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆమె కూడా కాంగ్రెస్ లోకి వెళ్తారని అనుకున్నారు. ఈ దిశగా ఓ సారి చర్చలు కూడా జరిపారు. కానీ కాంగ్రెస్ లో చేరికపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయడం కన్నా స్వతంత్రంగా పోటీ చేస్తే అందరి మద్దతు లభిస్తుందన్న అంచనాలో ఉన్నారని అటున్నారు. ఓ పార్టీ తరపున బరిలోకి దిగితే ఇతర పార్టీలు మద్దతు ఇవ్వవు. వివేకానందరెడ్డి హత్య విషయంలో జగన్మోహన్ రెడ్డి నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి.

# గంజాయి చాటున మిరప

అనంతపురం, మార్చి 2 మిరప చేను మాటున గంజాయి సాగు చేస్తున్నాడు రైతు. పక్కా ప్లాన్తో నిర్వహించిన ఆపరేషన్లో అసలు యవ్వారం వెలుగులోకి వచ్చింది. వ్యవసాయంలో నష్టాలు వచ్చేటప్పుడు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన మాటలు ఓ రైతుకు వేరేలా అర్థమైంది. ఇక వ్యవసాయం దండగ అనుకున్నాడో.. ఏమో..! గంజాయి సాగు చేస్తూ పండగ చేసుకుంటున్నాడు. శ్రీసత్యసాయి జిల్లా గుడిబండ మండలం మందలపల్లి గ్రామంలో హనుమంతరాయప్ప అనే రైతు మిరప తోటలో గంజాయి సాగు మొదలుపెట్టాడు. హనుమంతరాయప్ప తన పొలంలో వక్క, మిరప తోట ముసుగులో గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్న హనుమంతురాయప్ప బండారాన్ని తోటి రైతులే బయటపెట్టారు. రోజూ మిరప చేనుకు వెళ్లి గంజాయి మొక్కలకు నీళ్లు పెడుతున్న హనుమంతరాయప్ప వ్యవహారశైలిపై అనుమానం వచ్చిన చుట్టుపక్కల రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు? పక్కా సమాచారంతో సెబ్ అధికారులు హనుమంత రాయప్ప గంజాయి సాగు చేస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. మిరప తోట మధ్యలో ఎవరికీ అనుమానం రాకుండా 13 గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు అధికారులు గుర్తించారు. రైతు హనుమంతరాయప్ప చేత 13 గంజాయి మొక్కలను పీకించి, అతనిపై కేసు నమోదు చేశారు సెబ్ అధికారులు. పత్తి, మిరప చేలలో అంతర్ పంటగా కందులు, మినుములు వేయడం చూశా. కానీ మిరప తోటలో అంతర్ పంటగా గంజాయి సాగడాన్ని ఇదేందయ్యా ఇది.. మేము ఎక్కడా చూడలేదు అంటున్నారు తోటి రైతులు. నిందితుడిని అరెస్ట్ చేసిన సెబ్ అధికారులు రిమాండ్కు తరలించారు.

# 6 నుంచి ప్రజల్లోకి సీబీఎన్

విజయవాడ, మార్చి 2 తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆరు పదుల వయసులోనూ విశ్రాంతి ఎరుగక పార్టీ కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రా కదలిరా పేరుతో సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు.. ఈనెల ఆరో తేదీ నుంచి మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రజాగలం పేరుతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. మార్చి ఆరో తేదీన ప్రారంభం కానున్న ఈ సభలు వరుసగా ఐదు రోజులుపాటు ఐదు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ ఏర్పాటు చేస్తోంది. ప్రజాగలం పేరుతో చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న ఈ సభల్లో ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగానే ఐదు రోజులపాటు భారీ ఎత్తున ప్రజాగలం కార్యక్రమాన్ని అనేక ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. ప్రజాగలం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసిపి బలంగా ఉన్న స్థానాల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీకి బలమైన స్థానాలను లక్ష్యంగా చేసుకొని ఈ సభలను ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ ను ఉత్తేజితం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభ విజయవంతమైందని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మరో వినూత్న కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా కూటమికి వస్తున్న ప్రజాధరనను కొనసాగించే ఉద్దేశంలో ఆయన ఉన్నట్లు చెబుతున్నారు. ఈ సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాలుపంచుకునేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. బిజెపి కూడా కూటమిలో చేరితే ప్రజాగళం సభల్లో బిజెపి నాయకులు కూడా పాల్గొననున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు ఈ నెల నాలుగో తేదీతో రాప్తాడులో ముగియనున్నాయి. ఒక్కరోజు విరామం తీసుకుని ఆరో తేదీ నుంచి ప్రజాగళం కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రజాగళం పేరుతో చంద్రబాబు నిర్వహిస్తున్న కార్యక్రమం కర్నూలు జిల్లా నంద్యాలలో తొలిరోజు ఏర్పాటు చేయబోతున్నారు. ఉదయం కర్నూలులో పూర్తయిన వెంటనే మధ్యాహ్నం మైదుకూరులో మరో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున ప్రజలు వచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా పార్టీ కేడర్ కు ముఖ్య నాయకుల నుంచి సమాచారాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే 25 పార్లమెంటు స్థానాల పరిధిలో నిర్వహించిన రా కదలిరా సభలు విజయవంతం కావడంతో.. ప్రజా గళం కార్యక్రమాన్ని కూడా అంతే స్థాయిలో విజయవంతం చేయడంపై పార్టీ నాయకులు దృష్టి సారించారు. ఇప్పటికే పలు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో ఆయా అభ్యర్థులు భారీ ఎత్తున జనాలను సమీకరించేలా పార్టీ అధినాయకత్వం వారికి ఆదేశాలను జారీ చేసింది. ప్రజాగళం సభల తరువాత ఆయా ప్రాంతాల్లో పార్టీ మైలేజీ ఒక్కసారి పెరిగేలా వ్యూహరచన చేస్తున్నారు. ప్రతి సభల్లోను అక్కడ నెలకొన్న సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు తాము అధికారంలోకి వస్తే వాటిని ఎలా పరిష్కరిస్తామన్న విషయాలను కూడా చంద్రబాబు వివరించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి

## శివనామస్మరణతో మానసిక ప్రశాంతత

ఇతిహాస పురాణ చరిత్రలోనే శివదీక్ష ప్రాచుర్యం పొందినట్లు విక్రమాదితున్ని,తామ్ర శాసనం ద్వారా తెలుస్తుంది. వారిలో మొట్టమొదటి భక్తురాలు పార్వతీదేవి, జగన్మాత పార్వతీదేవి చేపట్టి, పరమశివుడి అనుగ్రహం వల్లే అర్ధాంగి అయినది. శివుని శరీరంమదు అర్ధం భాగం స్వీకరించుటచే, పరమేశ్వరుడు కూడా అర్ధనారీశ్వరుడు గా మారాడు. కాగా బ్రహ్మ, విష్ణు, ఇంద్రుడు, శ్రీరామచంద్రుడు, శ్రీకృష్ణుడు, భక్తకన్నప్ప, పర్వతుడు, భక్త సిరియాలుడు వారు కూడా శివ దీక్షను పాటించారు. కార్తికేయుడు కూడా శివ దీక్షను పూని దేవత సీన్యాలకు అధిపతి అయ్యాడు. ఇంతటి దివ్య మహిమగల శివదీక్ష ఎంతో ప్రాచీనమైనదిగా చెప్పవచ్చు. శివదీక్షతో మోక్ష ప్రాప్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్న సంకల్పంతో, లక్షలాదిమంది శివ భక్తులు దీక్షను స్వీకరిస్తున్నారు. నియమ నిష్ఠలతో దీక్షను పూర్తిచేసి,మార్చి 8న జరిగే మహాశివరాత్రి నాటికి, స్వామివారికి ఇరుముడి సమర్పించేందుకు సన్నతమవుతున్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూర్ గ్రామంలో శివాలయాలు శివనామ స్వరముతో మారుమోగుతున్నాయి. శివ స్వాములు ఆచరించే మండల దీక్ష మానవ జీవన చక్రం పై ఆధారపడి ఉంటుంది.

## పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

### మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 02-: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయం లో ఓ ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం జరిగే పల్స్ పోలియోకార్యక్రమాన్నిపిల్లలతల్లిదండ్రులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో 31.350 పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. 112-.పోలియో బూత్లను, 4.మొబైల్ వాహనాలు టీమ్ను ఏర్పాటు చేశారన్నారు.

## శనివారం పలు కార్యక్రమాలకు హాజరైన అభిరుచి మదు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 02 - నంద్యాల పట్టణం లో శనివారం నాడు పాములపాడు కు చెందిన ఎంపీటీసీ కుమార్తె వివాహానికి భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూరజ్ గ్రాండ్ లో రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రూరల్ అధ్యక్షులు గురుబ్రహ్మ కృష్ణారెడ్డి మద్దిలేటి మధు గోపాల్ ఉపేంద్ర నాథ్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు

## 19వ వార్డు పొన్నాపురం లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 02 - నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీలో వార్డు కౌన్సిలర్ పరచూరి నారాయణమ్మ ఆద్వర్యం లో 60లక్షల గడపగడపకు మరియు సాధారణ నిధుల నుండి సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం .గతఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంత్రంలో నేడు సీసీ రోడ్లు, అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతున్నదన్నారు. వార్డును భవిషత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు కృ షిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పరుచూరి శ్రీరాములు, దేశం సుధాకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జంబులయ్య, మద్దిలేటి శెట్టి, కుమార్, కృష్ణ వెంకటేశ్వర్లు, రాజు, మధు గౌడ్, బోడెన్న, సంజన్న, కాజా శ్రీనివాసులు, సుబ్బయ్య, సందీప్, సుంకన్న, సుధాకర్, గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 2 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినట్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ బడిలో కాని, కాలేజీ లో గానీ చదవాలని, చదువుకున్న వారిని సమాజం గౌరవిస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకుని మంచిగా జీవించాలని, అమ్మాయి చదువు అవనికి వెలుగు అని, చదువుకున్న తల్లి ఆ ఇంటి కల్పవల్లి అని, బాల్యానికి సంకెళ్ళు వద్దు చదువే మన భవితకు ముద్దు, పిల్లలు బడికి పెద్దలు పనికి, విద్య నేర్చుకో వివేకం పెంచుకో అంటూ డోన్ పట్టణ పురవీధుల్లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకట రమణ, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు



# శంఖారావం కిట్ల పంపిణీ



విభారె న్యూస్ ఎమ్మిగనూరు మా ప్రతినిధి మార్చి 02- ఎమ్మిగనూరు మండలంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు మరియు ఆయా మండల నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తన స్వగృహంలో సమావేశం నిర్వహించిన టిడిపి ఉపాధ్యక్షులు జయనాగేశ్వర రెడ్డి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైసిపి పద్మవ్యూహాలను తలదన్నే విధంగా టిడిపి -జనసేన ఉమ్మడి పార్టీలు ప్రవేశ పెట్టిన సూపర్ 6 పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలని కోరుతూ వారికి శంఖారావం కార్యక్రమ కిట్లను పంపిణి చేసారు.

# 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి

### జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 02 – అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈనెల 3వ తేదీ జరిగే జరిగే పల్స్ పోలియో కార్యక్రమములో పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు తెలిపారు. శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి టెక్కే వరకు నిర్వహించే పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి సారి రెండు పోలియో చుక్కలు వేయించడం వల్ల పోలియో వ్యాధిపై నిరంతరము విజయము సాధిస్తుందన్నారు. పోలియో చుక్కలు వేయించండి పోలియో వ్యాధిని తరిమి కొట్టండి అనే నినాదాల ద్వారా ప్రజలకు పోలియో వ్యాధిపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. 3 వ తేది మిస్



అయినటువంటి పిల్లలను 4, 5 తేదిలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించామన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలియో మహమ్మారిని మన దేశం నుండి పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, మునిసిపల్ హెల్త్ అధికారి, డా. అంకిరెడ్డి ఇంచార్జ్ డెమో రవీంద్ర నాయక్, జగదీశ్వరప్ప, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు మరియు వారి సిబ్బంది, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిష్టానం పునరాలోచించాలి....

**కష్టపడ్డా ప్రతి కార్యకర్త అభిప్రాయం మేరకు పోటీలో ఉండేందుకు సిద్ధం భవిష్యత్తు కార్యాచరణ పై కార్యకర్తలతో అభిప్రాయాలు సేకరణ.**



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 2 డోన్ పట్టణంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి స్వగృహం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ మీదుగా టిడిపి ఆఫీస్ చేరుకోని భవిష్యత్తు కార్యాచరణ మీటింగ్ డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి నేను కోరుకుంటే వచ్చింది కాదు కోట్ల కేఈ వర్గాలు వద్దన్న తర్వాత అధిష్టానం వారి ఇరువురిని సంప్రదించి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్ని రకాలుగా ఆలోచించి దాదాపు రెండున్నర సంవత్సరం ముందు స్వయాన తెలుగుదేశం పార్టీ అధినేత పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు గారు సుబ్బారెడ్డి మీ అభ్యర్థి అనుమానాలు పెట్టుకోకండి పెద్ద ఎత్తున మెజార్టీతో సుబ్బారెడ్డిని గెలిపించాలని ప్రకటించడం తదనంతర కార్యచరణ ప్రతి ఇంటి ఇంటికి తిరిగి తెలుగుదేశ



కార్యకర్తల కోసం గత రెండున్నర సంవత్సరాలుగా కృషి చేశాను అయితే గత వారం రోజుల క్రితం అధిష్టానం కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ని అభ్యర్థిగా ప్రకటించడం కార్యకర్తలను ఇబ్బందులలో గురిచేసింది దీనిపై అధిష్టానం పునరాలోచించాలి లేనిపక్షంలో భవిష్యత్తు కార్యాచరణ పై కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా పోటీకి సిద్ధం అవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ అలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్, బేతంచేర్ల మండలం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నాం చంద్రశేఖర్, టిడిపి నాయకులు పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు వేంకటేశ్వర రెడ్డి, అంకిరెడ్డి, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, క్లస్టర్ ఇంచార్జ దానం మధు, బేతంచేర్ల టిడిపి కౌన్సిలర్ లు , తెలుగుయువత కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు మరియు డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా

### ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 02 - - 24 మల్టీ నేషనల్ కంపెనీలు- 4వేల ఉద్యోగాలు- వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగ విద్యార్థులునంద్యాల పట్టణంలోని పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 24 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపుగా 4 ఉద్యోగ అవకాశాలు కల్పించడ జరుగుతున్నది. వేలాదిమంది నిరుద్యోగ యువత జాబ్ మేళాలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నిరుద్యోగ యువత ఈ జీవితకాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత భవిష్యత్తును పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో....... గురువయ్య, మహబూబా బాష,, జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్ఓఓ ఏపీఎస్ఎస్ఓసి మెంటర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మరమ్మతుల నిమిత్తం కరెంటుకు అంతరాయం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 2 ఆదివారం 03-03- 2024 డోన్ పట్టణం లోని ఇండస్ట్రియల్ సబ్ స్టేషన్ నందు గల ఇండస్ట్రియల్ ఫీడర్,వాటర్ వర్క్స్ ఫీడర్, మరియు కనపకుంట ఫీడర్ 11 కెవి లైన్ పనులు జరుగుతున్నందున బేతంచెర్ల రోడ్డులోని ఫ్యాక్టరీలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని అలాగే కనపకుంట ఫీడర్ కింద వచ్చే గ్రామాలకు ఇచ్చే త్రి ఫేస్ కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని మిగతా కరెంటు సాయంత్రం ఐదు గంటల తర్వాత ఇవ్వడం జరుగుతుందని ఏఈ నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## టిడిపిలో చేరిన ఖాదర్ బాషా, మిత్రులు



ఎన్ పి కుంట మార్చి 2 కదిరి పట్టణం కందికుంట నివాసంలో శనివారం ఎన్ పి కుంట మండలం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి ముస్లిం మైనార్టీ నాయకులు కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీ లో చేరడం జరిగింది పార్టీ లో చేరిన వారు ఖాదర్ వలి, మాట్లాడుతూ వైసీపీలో మాకు ఎలాంటి గౌరవం దక్కలేదని చంద్రబాబు మళ్ళీ సీఎం కావాలని అలాగే మన కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలుపు కోసం కృషి చేస్తామని ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్న ఖాదర్ బాషా అమానుల్లా,ముబారక్,షేక్ బాబ్ జాన్,చాంద్ బాషా,చిన్న అంజినేయులు, లోకేష్,షేక్ షబానా,రఘునాథ్ రెడ్డి,మస్కూద్ వెంకటరమణ తదితరులు తదితరులను టిడిపి కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించిన కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.వి.పవన్ కుమార్ రెడ్డి ,మండల క్లస్టర్ ఇన్చార్జ దండే రవి, పాలగిరి బాషా, మైనార్టీ మండల అద్యక్షుడు షేక్ అజ్మతుల్లా,యువనాయకులు దండే గంగశేఖర్,బీసీ సెల్ రవి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190